

## వసంత పంచమి ఉత్సవాలు ప్రారంభం

బాసర శ్రీ సరస్వతీ అమ్మవారి ఆలయంలో వసంత పంచమి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా అర్చకులు పూజలు నిర్వహించారు.


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం ı 2 ఫిబ్రవరి 2025 ı ■ 11 పేజీలు




# నిరాశపరిచిన.. నిర్మలమ్మ పద్దు..!

- ఉమ్మడి జిల్లాకు కేంద్రం మరో సారీ మొండి చేయి ■ బడ్జెట్‌లో జిల్లా ప్రస్తావన ఊసే లేదు ■ దీర్ఘకాల పెండింగ్ పనులపై నిరాశే..
- ఆదిలాబాద్ సీసీఐ, విమానాశ్రయం, రైల్వే లైన్ సహా ప్రధాన ప్రాజెక్టులకు నిధులు జీరో ■ కొత్త పనులకు సంబంధించి హామీలు నిల్
- వేతన జీవులకు తీపి కబురు ■ 12లక్షల వరకు పన్ను లేదు ■ గిగ్ వర్కర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ ■ వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ ఊరట
- సింగరేణి కార్మికులకు ఊరట ■ రైల్వే, రహదారులు, ఇతర కేటాయింపుల్లేవు.. ■ ఆదాయపన్నుతోనే ఉద్యోగులకు ఉపశమనం
- బడ్జెట్‌లో ఊసేత్తని గిరిజన యూనివర్సిటీ ప్రవస్తావ
- బడ్జెట్‌లో నిర్మల్ జిల్లా కొయ్య బొమ్మలకు కొంత ఊరట
- కేంద్ర బడ్జెట్‌పై ఉమ్మడి జిల్లా వాసులు పెదవి విరుపు
- బడ్జెట్‌పై రాజకీయ, ప్రజా సంఘాల నాయకుల విమర్శలు

10లో

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ సామాన్య, మధ్య తరగతి ప్రజానీకాన్ని తీవ్ర నిరాశపర్చింది.. బడ్జెట్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వాసులను నిరాశ పరిచింది.. ఉమ్మడి జిల్లాకు పెద్దగా ప్రయోజనం చేకూరే అంశాలు లేవు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు పెద్దపీట వేసినట్లుగా ఉంది. ప్రత్యేకంగా ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో కొత్తగా విధించిన పన్నులతో ఈ బడ్జెట్‌పై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు సహా కొత్తగా ఏ ఒక్క అభివృద్ధి పనికి సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తావనే కనిపించలేదు. ప్రధానంగా మూతబడిన ఆదిలాబాద్ సీసీఐ తెరిపించే విషయంలో కేంద్రం కచ్చితంగా అవకాశం ఇస్తుందని, రైల్వే లైన్లకు సంబంధించి ఆశించారు. ఇక ఎప్పటిలాగే రైల్వే బడ్జెట్‌లో జిల్లాకు నిరాశే ఎదురైంది..ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్‌ను ఈ సారి కేంద్రం మొండి చెయ్యి చూపింది. సింగరేణి కార్మికులకు కాస్త ఊరటనిచ్చింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టేక్ కేర్ క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్రం బడ్జెట్‌లో ప్రకటించింది. నిర్మల్ బొమ్మకు భరోసా కల్పించింది.. ఈ ప్రకటన ప్రభావం మన నిర్మల్ బొమ్మకు మరింత ప్రాధాన్యత పెంచే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. మొత్తానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఉమ్మడి జిల్లాపై కరుణ చూపలేదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

వివరాలు8లో

వెదెరు కర్రతో బేతల్ నృత్యం చేస్తున్న మెస్రం పెద్ద



## చివరి అంకానికి నాగోబా జాతర

- బుడుందేవ్ వైపు మెస్రం వంశీయుల అడుగులు..
- శాంపూర్ జాతరకు సన్నాహాలు ■ కిక్కిరిసిన కేస్లాపూర్..
- సంప్రదాయబద్ధంగా మండగాజిలింగ్ పూజలతో ముంగిపు..

పుష్యమాస అమావాస్యను పురస్కరించుకుని జనవరి 28న మహాపూజతో నాగోబా జాతర ప్రారంభించిన మెస్రం వంశీయులు శనివారం బేతల్ పూజలతో సంప్రదాయ పూజలు ముగించారు. సంప్రదాయ వాయిద్యాల మధ్య గోవాడ్ ముఖద్వారం వద్ద మెస్రం మహిళలు మెస్రం వంశ పెద్దల కాళ్లు కడిగి బేతల్ ఆహ్వానించారు. మెస్రం పెద్దలు వెదురు కర్ర పట్టుకుని బేతల్ నృత్యం చేశారు. నాగోబాకు మొక్కి సంప్రదాయ పూజలు ముగించారు.

### కన్నాల అడవిలో
## పులి మకాం



● వివరాలు 4లో

- పత్తి చేనులో పందిపై దాడి
- అటవీ అధికారుల పర్యవేక్షణ

కుమురంభీం జిల్లా తిర్యాణి అటవీ ప్రాంతం నుంచి బెల్లంపల్లి శివారు అటవీ ప్రాంతంలోకి వచ్చిన పులి అలుపేరు గకుండా తిరుగుతోంది. పత్తిచేలు, అటవీ శివారు ప్రాంతాల్లో సంచరిస్తూ స్థానిక ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తోంది. పత్తి సేకరణకు వెళ్లిన కూలీలు శనివారం ఉదయం పులిని ప్రత్యక్షంగా చూసి హడలెత్తి పోయారు. రెండు రోజులుగా కన్నాల అటవీ ప్రాంతంలో మకాం వేసి ఉండడంతో అటవీ అధికారుల బృందం పర్యవేక్షిస్తోంది.

### ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వలేదని
## కుటుంబం ఘాతుకం



- పురుగుల మందు తాగి బావ, మరదలు బలవన్మరణం
- అప్పుల బాధతోనే కుటుంబం చనిపోవాలని నిర్ణయం
- పురుగుల మందు తాగిన రాకేశ్, అతని భార్య, మరదలు
- ఆసుపత్రికి తరలిస్తుండగా రాకేశ్, అతని మరదలు మృతి
- చికిత్స పొందుతున్న భార్య లావణ్య పరిస్థితి విషమం..

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఉమ్డం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఓ కుటుంబం మొత్తం అప్పుల వేదన భరించలేక ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. దానిలో భాగంగానే పురుగుల మందు తాగి రాకేశ్(40), ఆయన మేన మరదలు(17) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే తమ సొంతూళ్లునే వ్యవసాయం చేస్తూ ఆకుల రాకేశ్ అనే వ్యక్తి ఆదిలాబాద్‌లో క్రిమిసంహారక మందుల దుకాణం నడుపుతున్నారు. తనకు భార్య లావణ్య, పదేళ్ల వయస్సున్న కూతురు ఉన్నారు. ఏఎన్ఎం శిక్షణ తీసుకొన్న రాకేశ్ మేనమామ కూతురు వారి వద్దే ఉంటోంది. ఆమెకు తల్లి, తండ్రి లేరు. వీరంతా కలిసి ఈరోజు ఆత్మహత్య చేసుకోవడానికి పొలానికి వెళ్లారు. దారుణానికి ఒడిగట్టారు. 4లో

## పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం

ఓటర్ల జాబితా సిద్ధం చేయండి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

11



## శాసన మండలి ఎన్నికలు
# సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** శాసనమండలి ఎన్నికలను అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల స్థానానికి, నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ ఎన్నికల కార్యచరణ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవలసిన చర్యల పై నివేదిక అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసన మండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఈ నెల 3న విడుదల చేయడం జరుగుతుందని, 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13లోపు ఉపసంహరణ, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని, 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీ లోపు పరిష్కరించాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రకటనలు / ప్రసారాలను పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన వసతులు కల్పించాలని, ఈ నెల 27న ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు లోబడి జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని, బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, జంబో బ్యాలెట్, సాధారణ బ్యాలెట్ బాక్సులను సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని, పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ధ్రువపత్రాలు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం తదితరులు పాల్గొన్నారు.




## గాంధారి ఖిల్లా మైకమ్మ జాతరను
# ఘనంగా నిర్వహించాలి
### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో ఈనెల 14వ తేదీ నుండి జరిగే గాంధారి ఖిల్లా మైకమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి జాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీలలో జరిగే మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, హ్యాపీ భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఈ సందర్భంగా అధతికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయక్ కోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పెద్ది భార్గవ్ పటేల్, గంజి రాజన్న ఆదివాసీ నాయకులు, సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రాజన్న, మనుమతుల కుమార్ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఇస్తరాకు కుటీర పరిశ్రమను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే మోదగాకుతో ఇస్తారులను తయారు చేయడం అభినందనీయమన్నా రు. మహిళలను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే క చర్యలు చేపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పి, ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలన్నారు. అనంతరం ఎల్లగడప గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భేటీ బచావో భేటీ పడావోపై అవగాహన





**నిర్మల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** శనివారం నిర్మల్ సోఫినగర్ కేజీబీవిలో విద్యార్థులకు బాల్య వివాహాలు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తీ కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిసిపిఓ మురళి, జిసిడిఓ సలోమి కరుణ, కేజీబీవీ ఎస్ఓ సుజాత, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, మౌనిక లు, చైల్డ్ హెల్ఫ్ లైన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతోనే
# మానసిక ప్రశాంతత
### సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** పట్టణ కేంద్రంలోని సద్గురు శ్రీ సాయిబాబా ఆలయ 28వ వార్షికోత్సవంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సద్గురు సాయి బాబా విగ్రహానికి పాలాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయ వార్షికోత్సవానికి తనవంతుగా 40 క్వింటల బియ్యం అందజేసి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సద్గురు శ్రీ సాయిబాబా సబ్ కా మాలిక్ ఏక్ అనే నినాదంతో సర్వ మతాల దేవుళ్ళు ఒకరేనని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రజలపై సాయిబాబా ఆశీస్సులు ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని, ప్రపంచమంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# అడవి పందిపై పెద్దపులి దాడి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బుగ్గ దేవాలయం అటవీ ప్రాంతంలో అడవి పందిపై పెద్దపులి దాడి కలకలం రేపింది. ఇవాళ ఓ పత్తి చేనులో పెద్దపులికి కనిపించిన అడవి పందిపై దాడి చేసి హతమార్చింది. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులు ధృవీకరించారు. కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ బుగ్గ రాజరాజేశ్వర దేవస్థానానికి వెళ్లే ప్రధాన దారిలో తోకల మల్లేష్‌కు చెందిన పత్తి చేనులో అడవి పందిపై పెద్దపులి దాడి చేసింది. రెండు రోజులుగా పెద్దపులి అక్కడే సంచరిస్తుంది. పత్తి చేనులోనే పెద్దపులి తిష్ట వేసి ఉండడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు ముందు పత్తి చేనులో పనిచేస్తున్న కూలీలకు పెద్దపులి కనిపించిందని సమాచారం. పులిని చూసిన కూలీలు పరిగెత్తారు. ఎంతో చాకచక్యంతో తృటిలో ప్రాణాలను కాపాడుకున్నారు. అదే సమయంలోనే అడవిపందిపై పెద్దపులి దాడి జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనకు అతి సమీపంలోనే లక్ష్మీపురం గ్రామం ఉంటుంది. పులిదాడిలో పంది హతమైన ఘటనతో గ్రామీణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. లక్ష్మీపురం శివారులోని చేలల్లో పెద్దపులి దాడి ఘటనతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లరాదని ఫారెస్ట్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అటువైపుగా ఎవరూ వెళ్లవద్దని ఫారెస్ట్ అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. కన్నాల శివారు ప్రాంతం నుంచి పెద్దపులి పరిసర ఏ గ్రామానికి అయినా వెళ్లే ప్రమాదం ఉందని ఫారెస్ట్ అధికారులు అంటున్నారు. పులి అడుగుజాడలను కనిపెడుతున్నారు.



# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిర్మల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** నిర్మల్ పట్టణంలో శరత్ మహల్, కోర్ట్, బిఎస్ఎన్ఎల్ ఏరియాలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టనున్నట్లు డీఈ నాగరాజు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలోఆదివారం ఉదయం 11నుంచి సాయంత్రం 4వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# వాణిజ్య పంటల సాగుపై అవగాహన కల్పించాలి

## జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)** జిల్లాలో రైతులు వ్యవసాయ సాగులో లబ్ధి పొందే విధంగా ప్రత్యామ్నాయ, వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పశువైద్య శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో చేపట్టవలసిన వ్యవసాయ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. సాధారణ పంటలు మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలు, మాల కూరగాయల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. పాడి రైతులు పౌల్ట్రీ, గొర్రెల పెంపకం, చేపల పెంపకం పై దృష్టి సారించాలని తెలిపారు. అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్, పండ్ల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని, వ్యవసాయ అధికారులు ప్రభుత్వ పథకాలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 3 వేల ఎకరాల ఆయిల్ పామ్ తోటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో రైతులు లబ్ధి కొరకు రాయితీ, కూలి ధరలు, ఆయిల్ ఫామ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంశాలపై వివరించారు. 5 ఎకరాల కంటే తక్కువ భూమి విస్తీర్ణం గల రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లాభ పడేలా వివరించాలని, ప్రతి రోజు 5 నుండి 10 మంది రైతులకు లాభదాయక మార్గాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పోడు భూములు, అటవీ భూములు, గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల క్రింద వెదురు మొక్కలు నాటడం జరుగుతుందని, సెరికల్చర్, అడవి ప్రాంతాలలో వెదురు చెట్ల పెంపకంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలానుగుణంగా పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆధార్ సీడింగ్, ఈ-కె.వై.సి. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతు సమస్యలను తెలుసుకోవాలని, పంటల సాగులో మెళకువలు, పంటలపై అడవి పందుల దాడి నియంత్రణ అంశాలపై రైతులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారాయి స్థావరాలపై పోలీసు దాడులు

**దహేగాం, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మర్రిపల్లి, కల్వాడ, దేవులగూడ, కమ్మర్‌పల్లి గ్రామాల్లోని నాటుసారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి 20లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. బెల్లం పాకం ధ్వంసం చేశారు. దాడుల్లో కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఈ దాడులలో ఆదిలాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు డి. గంగారెడ్డి, అక్బర్ హుస్సేన్ ఎస్సైలు ఐ.సురేష్, పి.రాజేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.



# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**కుభీర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి వారికి ఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అన్ని వస్తులు అందుతున్నాయా లేదా అనే విషయాన్నీ తెలుసుకోవడానికి శనివారం మండల కేంద్రమైన కుబీర్ ఆశ్రమ పాఠశాలను మండల ఎంపీడీఓ నవనీత్ కుమార్ మరియు మండల పంచాయతీ అధికారి మోహన్ సింగ్ లు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పాఠశాలలో విద్యార్థులతో మధ్యన భోజనన్ని పరిశీలించారు. అదే విదంగా విద్యార్థులకు రాత్రి సమయంలో చలి తీవ్రతతో ఉండకుండా రగ్గులు ఉన్నాయా లెవా అని అడిగితెలుసుకున్నారు. దింతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాల ఉపాధ్యాయుడికి సూచించారు. ఎంపీఓ మోహన్ సింగ్ ఉన్నారు.



# నమ్మించిచాడు.. నగలు కాజేశాడు

**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో ఓ ప్రయాణికురాలికి మాయమాటలు చెప్పి నగలు అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ ప్రమోదారావు తెలిపిన వివరాల ప్రకారం చెన్నూర్కు చెందిన గద్దె సమ్మక్క గత నెల 30న ఆసిఫాబాద్ వెళ్లేందుకు మంచిర్యాల బస్టాండ్లో కూర్చుంది. ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి బంగారం ముద్ద అనిచెప్పి ఓ పేపర్ చేతిలో పెట్టాడు. దీంతో ఆమె మతిస్థిమితం కోల్పోయి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు ఇచ్చేసింది. వెంటనే సదరు వ్యక్తి అక్కడి నుంచి ఉడాయించాడు. ఇంటికి వెళ్లాక విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు ఓ గుర్తు తెలియని వ్యక్తిని కనిపెట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# అడవిలో ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ నుంచి బెజ్జూర్‌కు శనివారం వెళ్తున్న ఆర్టీసీ బస్సు పెంచికల్‌పేట సమీపంలోని అటవీ ప్రాంతాల్లో ఆగిపోయింది. దీంతో దాదాపు 2 గంటల పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ మార్గంలో కాలం చెల్లిన బస్సులను నడుపుతున్నారని, వీటిలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్నారని వాపోయారు. అధికారులు స్పందించి ఈ మార్గంలో కండిషన్ కలగిన బస్సులను నడపాలని కోరుతున్నారు.



# బెల్లంపల్లిలో అక్రమ షెడ్ల తొలగింపు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న దుకాణాల ముందు నెలకొల్పిన అక్రమ షెడ్ల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. శనివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కాంట బస్టాండ్ వద్ద దుకాణదారులు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న షెడ్లను జేసీబీతో తొలగించారు. దుకాణాల ముందు రోడ్డు పక్కనే అక్రమంగా షెడ్లు ఏర్పాటుతో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు అక్రమ షెడ్ల తొలగింపునకు పూనుకున్నారు. ఈ క్రమంలో దుకాణదారులు జేసీబీకి అడ్డుపడ్డారు. అధికారులతో గొడవకు దిగారు. పోలీసులు జోక్యం చేసుకొని అడ్డుపడితే కేసులు పెడతామని చెప్పడంతో వెనక్కితగ్గారు. కాంటా ప్రధాన రహదారికి పక్కనే ఏర్పాటు చేసిన అన్నిరకాల షెడ్లను తొలగించాలని, లేకపోతే కూల్చివేస్తామని అధికారులు దుకాణదారులను హెచ్చరించారు.

# బాధ్యతలు స్వీకరించిన శ్యాంసుందర్

**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

మండల తహసీల్దార్‌గా ఏ శ్యాంసుందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన గుంజల శంకర్ పదవీకాలం ముగియడంతో జైనథ్ తహసీల్దార్‌గా పనిచేసిన శ్యాంసుందర్ బదిలీపై ఇక్కడకు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ హీరలాల్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్ రెడ్డి, ఆర్ఐలు శ్యాంసుందర్ రెడ్డి, నర్సింగ్, జూనియర్ అసిస్టెంట్లు కరుణాకర్, మెహరాజ్, సంజీవ్ కుమార్, స్రవంతి, ఆపరేటర్ ఆశన్న పాల్గొన్నారు.



# ఆపరేషన్ స్మైల్‌లో 57 మంది బాలకార్మికులకు విముక్తి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ జిల్లా వ్యాప్తంగా 57 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 02 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 57 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 54 మంది బాలురు, 03 బాలికలు ఉన్నారని తెలిపారు. ఆసిఫాబాద్ సబ్ డివిజన్ లో మొత్తం 21 మంది కాగా ఇందులో 21 మంది బాలురు, కాగజ్‌నగర్ సబ్ డివిజన్ లో మొత్తం 36 మంది కాగా ఇందులో 33 మంది బాలురు , ముగ్గురు బాలికలు. జిల్లాలో మొత్తం 57 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను ప్రమాదకరమైన ప్రదేశాల్లో పనిలో పెట్టుకున్న యజమానులపై కేసు నమోదు చేసి బాలబాలికలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. 14 సం. వయస్సులోపు గల బాలబాలికలను ఎలాంటి పనులలో పెట్టుకోరాదని, 15 నుంచి 18సంవత్సరాల వయసు గల బాలబాలికలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టడం చట్టరీత్యా నేర మని, బాలబాలికలని కార్మికులుగా ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఎస్పీ అభినందించారు.

# ఆరోగ్యశ్రీ వైద్య సేవలపై ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ తనిఖీ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ డాక్టర్ రాధిక విజిట్ చేశారు. ఇవాళ ఆమె బెల్లంపల్లి ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ, డయాలసిస్ వైద్య సేవలను తనిఖీ చేశారు. ఆరో గ్యశ్రీ వైద్య సేవలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆరోగ్యశ్రీ పరిధిలోని డయాలసిస్, ఇతర పేషెంట్లను స్వయంగా కలిసి మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని స్వయం గా అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఆరోగ్యశ్రీ రోగులకు బస్సు పాసుల సౌకర్యం అమలుపై ఆరా తీశారు. బస్ పాస్ లేని పేషెంట్లకు వెంటనే బస్సు పాసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ వైద్య సేవలను శ్రద్ధగా అందించాలన్నారు. డయాలసిస్, ఆరోగ్యశ్రీ విభాగాలను ఆమె శ్రద్ధ గా పరిశీలించారు. రాజీవ్ఆరోగ్య శ్రీ వైద్య సేవలు, డయాలసిస్ పే షెంట్లకు అందుతున్న వైద్య సేవల పై ఆరా తీశారు. పేషంట్లతో నేరుగా మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నారు. ఆస్పత్రి వైద్య సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగం వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఆ ర్ఎంఓ డాక్టర్ పి వి ఎస్ఎన్ మూర్తి, హెడ్ నర్స్ షీలా, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, డిఎం సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.





## చదువులో రాణించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుతూనే చదువులో రాణించాలని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం రెబ్బెన మండలం గంగాపూర్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలలో ఏర్పాటు చేసిన బేటి బచావో -బేటి పడావో కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థినిలకు ఏదైనా ఆరోగ్య సమస్యలుంటే ఆరోగ్య కార్యకర్తకు సమాచారం అందించాలన్నారు.

## కులబహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**దహేగాం, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
తమను కులబహిష్కరణ చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండలంలోని ఇట్యాలకు చెందిన గంగపుత్రులు శనివారం తహసీల్దార్ కవిత, ఎస్సై రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల క్రితం గ్రామంలో ఓ వర్గానికి(దళిత) చెందిన ఇంట్లో శుభకార్యం ఉంటే వెళ్లగా కులపెద్దలు పంచాయితీ నిర్వహించి ఎనిమిది కుటుంబాల ను కుల బహిష్కరణ చేశారన్నారు. దీంతో తమను పశువుల కంటే హీనంగా చూస్తున్నారన్నారు. రాటె వెంకటి, బక్కయ్య, మల్లయ్య, కిషన్, గణపతి, ఇస్తారి, రవీందర్, రాటె తిరుపతి పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ముథోల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**



ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం భైంసా మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సుంక్లి గ్రామానికి చెందిన రాజేందర్ (37) అనే వ్యక్తికి గత ఆరు సంవత్సరాల క్రితం విడాకులు అయ్యాయి. అప్పటి నుండి ఒంటరిగా ఉంటూ ఒంటరితనాన్ని భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని యువకుడికి గాయాలు

**జైనూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
కొమురంభీం జిల్లా జైనూర్ మండలంలోని జమ్ని గ్రామ సమీపంలో శనివారం బైకు, ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. దీంతో బైక్ పై ఉన్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. జైనూర్ మండలం లెండిగూడ గ్రామానికి చెందిన సిడం జైతు ద్విచక్ర వాహనంపై కెరమెరి వైపు వెళ్తుండగా ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడని స్థానికులు తెలిపారు. యువకుడిని జైనూర్ ఆసుపత్రికి తరలించారు.



## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి డీఈవో



**గుడిహత్నూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
పదో తరగతి విద్యార్థుల పై ఉపాధ్యా యులు ప్రత్యేక శ్రద్ధ వహించి పదిలో వంద శాతం ఉత్తీ ర్ణత సాధించేలా కృషి చేయాలని డీఇఓ ప్రణీత అన్నారు. శనివారం మండలంలోని సీతాగోంది జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను తనిఖీ చేశారు. మార్చి నెలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున పదవ తరగతి విద్యార్థుల యొక్క అభ్యాసన స్థాయిని పరీక్షించారు.ప్రతి విద్యార్థిపై ప్రతి సబ్జెక్టులలో ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా ర్థులు అధిక మార్కులు సాధించేలా చూడాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పది పరీక్షలలో మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వలేదని ఘాతుకం





- పురుగుల మందు తాగి బావ, మరదలు బలవన్మరణం
- అప్పుల బాధతోనే కుటుంబం చనిపోవాలని నిర్ణయం
- పంటచేనులో పురుగుల మందు తాగిన రాకేశ్, అతని భార్య, మేన మరదలు
- ఆసుపత్రికి తరలిస్తుండగా రాకేశ్, అతని మరదలు మృతి
- భార్య లావణ్య పరిస్థితి విషమం..
- చికిత్స అందిస్తున్న వైద్యులు

**తలమడుగు, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఉమ్డం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఓ కుటుంబం మొత్తం అప్పుల వేదన భరించలేక ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. దానిలో భాగంగానే పురుగుల మందు తాగి రాకేశ్(40), ఆయన మేన మరదలు(17) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే తమ సొంతూళ్లనే వ్యవసాయం చేస్తూ రాకేశ్ అనే వ్యక్తి ఆదిలాబాద్‌లో క్రిమిసంహారక మందుల దుకాణం నడు పుతున్నారు. తనకు భార్య లావణ్య, పదేళ్ల వయస్సున్న కూ తురు ఉన్నారు. ఏఎన్ఎం శిక్షణ తీసుకొన్న రాకేశ్ మేనమామ కూతురు వారి వద్దే ఉంటోంది.ఆమెకు తల్లి, తండ్రి లేరు. వీరం తా కలిసి ఈరోజు ఆత్మహత్య చేసుకోవడానికి పొలానికి వెళ్లారు.

**అప్పుల బాధతోనే ఆత్మహత్య..**
"రాకేశ్ వేర్వేరు వ్యక్తుల వద్ద సుమారుగా రూ.60 లక్షలు అప్పుచేశాడు. ఆ డబ్బులను తమకు తెలిసిన రాకేందర్‌కు అప్పుగా ఇచ్చారు. రాకేశ్‌కు అప్పు ఇచ్చిన వ్యక్తులు డబ్బులను అడుగుతుండడంతో, ఇతను రాకేందర్‌ను అడిగాడు. రాజేందర్ వాయిదాలు వేస్తూ వచ్చాడు. దీంతో రాకేశ్ కుటుంబం తీవ్రమైన మనోవేదనకు గురయ్యింది. దీంతో కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకు న్నారు. అనుకున్న ప్రణాళిక ప్రకారమే రాకేశ్, అతని భార్య, మేన మరదలు పురుగుల మందు తాగారు.

**ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి..**
కూతురు ఫోన్‌లో మాట్లాడుతుండానే రాకేశ్, ఆయన భార్య, మేనమరదలు తమ వెంట తీసుకొచ్చిన పురుగుల మందు తాగారు. వీరు వెళుతున్న తీరును చూసి కాలనీకి చెందిన కొంతమంది స్థానికులు చూసి ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలిస్తుండగానే రాకేశ్, ఆయన మేన మరదలు ప్రా ణాలు విడిచారు. రాకేశ్ భార్య లావణ్య అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# బ్యాటరీల చోరీ నిందితుల అరెస్టు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
రైల్వే శాఖకు చెందిన ఎలక్ట్రికల్ బ్యాకప్ బ్యాటరీల చోరీ కేసును రైల్వే పోలీసులు ఛేదించారు. శనివారం బెల్లంపల్లి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం ఆర్పీఎఫ్ సీఐ బుర్ర సురేష్ గౌడ్ వివరాలు వెల్లడించారు. తాండూర్ మండలం రేచీనీ రోడ్-ఆసిఫాబాద్ రోడ్ రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న రేపల్లేవాడ శివారు రైల్వే ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు బ్యాకప్ బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. బెల్లంపల్లి, రామగుండం ఆర్పీ ఎఫ్ ఎస్సైలు నరేందర్, క్రాంతికుమార్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు. తాండూర్ మండలం కిష్టంపేటకు చెందిన మోటం శ్రీను, మహేష్‌ను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. 55 బ్యాటరీలు, ఓమినీ వ్యాను స్వాధీనం చేసుకున్నారు.



## బాసరకు కదలిన కాషాయ దళం

**-స్వచ్ఛ భారత్‌లో పాల్గొని ఘాట్లు శుభ్రం చేసిన కార్యకర్తలు**
**- రోజంతా స్వచ్ఛభారత్ కార్యక్రమంలోనే గడిపిన ఎమ్మెల్యే రామారావు పటేల్**



**ముథోల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
వసంత పంచమి వేళ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రభుత్వం ఏర్పాట్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రభుత్వ వైఖరి పై మండిపడుతూ తమ పుణ్యక్షేత్రాన్ని తామే కాపాడుకుంటామని స్వచ్ఛభారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపుతో ముథోల్ నియోజకవర్గం నుండి పెద్ద మొత్తంలో బిజెపి కార్యకర్తలు బాసర అమ్మవారి క్షేత్రానికి చేరుకున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు వారు విధుల్లో నిమగ్నమై ఘట్ల వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఎమ్మెల్యే వారితో కలిసి పనిచేయడంతో పాటు అక్కడే మధ్యాహ్నం వరకు ఉండి కార్యకర్తలతో కలిసి ఘట్ల వద్ద భోజనం చేశారు. ఎమ్మెల్యే పటేల్ స్వచ్ఛభారత్ కు మద్దతుగా అనుష కన్స్ట్రక్షన్స్ ముందుకు వచ్చి పనులు చేపట్టింది. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక రావడంతో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు, బాసర పంచాయతీ కార్మికులు పారిశుద్ధ పనుల్లో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపునిచ్చిన స్వచ్ఛభారత్‌తో బాసర గోదావరి ఘాట్లు శుభ్రమై, నది తీరాన కొత్త కళ వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర అమ్మవారి పుట్టిన రోజైన వసంత పంచమి వేళ ఏర్పాట్లపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. హిందువుల పండుగ అంటే చిన్న చూపా, అని మండిపడ్డారు. ఆలయ అధికార యంత్రాంగం పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్క పిలుపుతో కదిలి వచ్చిన బిజెపి కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం వివక్ష చూపకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు.



## విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బోథ్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో పోచమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ జయంతి

**కుభీర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుభీర్‌లో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మశాలి కూలస్తులు మార్కండేయ చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజేందర్ మాటాడుతూ.. పద్మశాలి సంఘం సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప అధ్యక్షులుపండరి సభ్యులు దేవిదాస్, భోజన్న, గణేష్ లక్ష్మణ్ సంజు, సంఘ సభ్యులు తదితరులున్నారు.





## బత్తుల సుదర్శన్‌ను సన్మానించిన కేటీఆర్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్ బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్‌కు ఆత్మీయ సన్మానం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బీఆర్ఎస్ పార్టీ తరుపున శాలువా, మెమొంటోతో ఆయనను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పదవీకాలం ఐదు సంవత్సరాలు ముగియడంతో బీఆర్ఎస్ పార్టీ తరుపున సేవలందించినందుకు గాను శాలువాతో సత్కరించారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సరస్వతి శిశుమందిర్ పాఠశాల జిల్లా అధ్యక్షురలు డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వ ర్యంలో మెడికల్ క్యాంపులో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలగురించి తెలిపారు. డాక్టర్ సాయి కిరణ్, డెంటిస్ట్ డాక్టర్ కీర్తి, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు... పాఠశాల ప్రభం ధకారిణి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించ మెడికల్ క్యాంపులో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలగురించి తెలిపారు.








## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేయాలి

**కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**నిర్మల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలలో పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుంచి నోటిఫికేషన్ అమలులోకి వస్తుందని తెలిపారు. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలాన్నారు. అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాకు పేరు తీసుకురావాలి

**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రస్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్, ఉపన్యాస పోటీల్లో జిల్లాకు పేరు తీసుకురావాలని డీఈవో యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఆంగ్ల ఒలింపియాడ్, ఉపన్యాస ప్రతిభా పరీక్షల్లో మెరిసిన విద్యార్థులను ఆయన అభినందించారు. హైదరాబాద్లో శుక్రవారం నిర్వహించిన పోటీల్లో ఇంగ్లిష్ ఒలింపియాడ్ స్ట్రీమ్ టు విభాగంలో మంచిర్యాల టీఎస్ఎంఎస్ విద్యార్థిని ఎం.సంజన ప్రథమ, ఉపన్యాస పోటీల్లో టీఎస్ఎంఎస్ కాసిపేట విద్యార్థిని ఏ. అభివర్ధిని ద్వితీయ, జెడ్పీ పాఠశాల కిష్టాపూర్ విద్యార్థిని ఎస్.అరవిందరాణి తృతీయ బహుమతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో క్వాలిటీ అండ్ ఓఎస్సీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, ఇంక్లూజివ్ కమ్యూనిటీ మొబైల్ కోఆర్డినేటర్ చౌదరి, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.విజయలక్ష్మి పాల్గొన్నారు.



## కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే పాల్వాయి



**సిర్పూర్ (టి), ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ టి మండలంలోని పారిగాం గ్రామంలో శనివారం జై శివాజీ యూత్ కమిటి వారి కబడ్డీ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ బాబు కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు చనకపురే లావణ్య, నీరటి సత్యనారాయణ, ఒడ్డెటి నాని, మాజీ సర్పంచ్ చౌదరి నానాజీ, ఎల్ములే శంకర్, విలాస్, అశోక ఆర్య, స్వప్నిల్, దివాకర్, ఉద్ధవ్, శేఖర్, మనోజ్, ప్రశాంత్, సాయి, ధనరాజ్, సంతోష్, కుశబ్ రావు, భావుజి తదితరులు పాల్గొన్నారు.



## కన్నాల అడవిలో పులి మకాం

**పత్తి చేనులో అడవి పందిపై దాడి - అటవీ అధికారుల బృందం పర్యవేక్షణ**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తి ర్యాణి అటవీ ప్రాంతం నుంచి బెల్లంపల్లి శివారు అటవీ ప్రాంతంలోకి వచ్చిన పులి అలుపే రు గకుండా తిరుగుతోంది. పత్తిచేలు, అటవీ శివారు ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. పత్తి సేకరణకు వెళ్లి న కూలీలు శనివారం ఉదయం పులిని ప్రత్యక్షంగా చూసి హడలెత్తిపోయారు. రెండ్రోజులుగా కన్నాల అటవీ ప్రాంతంలో మకాం వేసి ఉండడంతో అటవీ అధికారుల బృందం పర్యవేక్షిస్తోంది. పులి కదలికలను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నా ఎక్కడా చిక్కలేదు. శుక్రవారం కాసిపేట మండల పరిధి పెద్దమ్మ ఆలయం వైపు వెళ్లినట్లు అటవీ అధికారులు గుర్తించగా.. శనివారం ఉదయం మళ్లీ అదే మా ర్గంలో కన్నాల అటవీ ప్రాంతానికి చేరింది. కన్నాల గ్రామ శివారు నుంచి గుట్ట మార్గాన బుగ్గ ఆలయం వరకు విస్తరించి ఉన్న అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తోంది. బుగ్గ ఆలయానికి వెళ్లే మార్గంలో లక్ష్మీపురం గ్రామ శివారులో అడవి పందిపై దాడి చేసి హతమార్చింది. ఈ దృశ్యాన్ని దూ రం నుంచి గమనించిన కూలీలు ప్రాణభయంతో ఇళ్లకు పరుగులు తీశారు. బెల్లంపల్లి మున్సిపాల్టీ 13వ వార్డు పరిధిలోని కుంట రాములుబస్తీ రిజర్వు ఫారెస్టు పక్కనే ఉంది. అటవీ ప్రాంతానికి చేరువలో ఉన్న ఈ బస్తీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు. దీంతో ఈ ప్రాంతంలోని ప్రైవేటు పాఠశాలకు యాజమాన్యం ముందు జాగ్రత్తగా శనివారం సెలవు ప్రకటించింది. బుగ్గ దేవాలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిపి వేయాలని అధికారులు ఆదేశించారు.






## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

# ఏర్పాట్లను పూర్తి చేయాలి

**కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, వినోద్ కుమార్, సంబంధిత అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 32 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 18 మండలాలలోని 32 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 16417 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావు లేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7 వ తేదీలోగా పరిష్కరించాలని, పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు.




## వేసవిలో నీటి సమస్య

# రాకుండా చూస్తాం

**మండల పంచాయతీ అధికారి మోహన్ సింగ్**



**కుభీర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
మండలంలో అన్ని గ్రామాలలో రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ముందుగానే నీటి సమస్యపై గ్రామంలో పర్యటించాడం జరుగుతుందని మండల పంచాయతీ అధికారి మోహన్ సింగ్ అన్నారు. శనివారం మండలంలోని చోండి, గోడసరా, సౌన గ్రామంలో మిషన్ భగీరథ అధికారి ప్రశాంత్ మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ రాజేష్‌తో కలసి గ్రామంలో పర్యటించాడం జరిగింది. దీంతో పంచాయతీ అధికారి మోహన్ సింగ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు రానున్న వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా చూడాలని మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శి అధికారులకు సూచించారు. అదే విధంగా కొన్నిగ్రామాలో ఇప్పటికి మిషన్ భగీరథ పైపులైన్ లు లేకేజేలు ఏర్పడడంతో కొన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదురుకోవడం జరుతున్న విషయం తెలుస్తుంది. దీంతో అన్ని గ్రామంలో ప్రతి రోజు పర్యటించి నీటి సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న నీటి ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చూడలని అన్నారు. గ్రామంలో వేసవి కాలంలో అన్ని గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు రమేష్, సాయినాథ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ముగిసిన అఖండ హరినామ సప్తహం

**ముథోల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని చించాల గ్రామంలో గత ఏడు రోజులుగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తహం శనివారంతో ముగిసింది. చివరి రోజు కావడంతో మహిళలు ఉదయాన్నే మంగళ హారతులతో సప్తహంలో పాల్గొన్నారు. నారాయణ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు కాగడ హారతి, గథభజన, సంకీర్తనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాని నిధుల గుండా శోభయాత్రను నిర్వహించి, జ్ఞానేశ్వరి పారాయణం చేశారు. ఈ సందర్భంగా సప్తహం కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సాగౌడ్, కు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. దీంతో ఏడు రోజులుగా కొనసాగిన సప్తహం హాజరై న భజనదిండులను భజన బృందం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సప్తహం కు వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.





# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య**

**బెజ్జూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని కాగజ్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శుద్దాల దేవయ్య అన్నారు. పెద్ద సిద్దాపూర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ గా హకీమ్ టీం, రన్నర్‌గా పెద్ద సిద్దాపూర్ పి రవి కుమార్ టీంలో గెలుపొందాయి. గెలుపొందిన విజేతలకు బహుమతులను కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూస శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారం, పెద్ద సిద్దాపూర్ మాజీ సర్పంచ్ రవికుమార్, కార్యదర్శి వైకుంఠం, బీపీఎం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం



- 88మంది బాల కార్మికులకు విముక్తి
- బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు
- రామగుండం సీపీ శ్రీనివాస్

**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ముగిసిందని రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం విజయవంతంపై ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఏడాదిలో రెండుసార్లు జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడికి వెళ్లాల్సిన పిల్లలు బడికి వెళ్లకుండా పనికి వెళ్తే వారిని గుర్తించడం, కంపెనీలు, హోటళ్లు, గ్యారేజీలు, బేకరీల్లో పని చేస్తున్న చిన్నారులను గుర్తించి వారి భవిష్యత్తు మార్గం చూపిస్తారని తెలిపారు. తప్పిపోయిన వారిని గుర్తించడం, చెరలో నుంచి విడిపించి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నామని పేర్కొన్నారు. జనవరిలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ ద్వారా కమిషనరేట్లోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో 88మంది చిన్నారులకు విముక్తి కల్పించి విద్యాసంస్థల్లో చేర్పించామని తెలిపారు. బాలకార్మికుడిని పనిలో పెట్టుకున్న ఒకరిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. బాలలను పనిలో పెట్టుకున్నవారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎక్కడైనా బాలబాలికలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరీ చేయించుకున్నట్లు దృష్టికి వస్తే వెంటనే 100 డయల్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# విద్యార్థులకు స్నాక్స్ అందజేత



**ముథోల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన బాసరలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో స్నాక్స్ ను అందించారు. ఈ సందర్భంగా బాసర మండల విద్యాధికారి జి. మైసాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో స్నాక్స్ ను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. ఆరు రోజులపాటు వివిధ రకాల స్నాక్స్‌ను విద్యార్థులకు సాయంత్ర సమయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో అందిస్తున్నామన్నారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.

# గంగాపూర్ వేంకటేశ్వరస్వామి జాతర ఘనంగా నిర్వహించాలి



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గంగాపూర్ శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 11 నుంచి 13 వరకు నిర్వహించనున్న జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి,ఏఎస్పీ చిత్తరంజన్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్రావుతో కలిసి అన్ని శాఖల అధికా రులు, జాతర కమిటీ ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాన్ని అందంగా ముస్తాబు చే యాలని సూచించారు. శాఖల వారీగా చేయాల్సిన పనులు, కల్పించాల్సిన వసతుల గురించి వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా ఏ ర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆలయాన్ని సందర్శించి బాలాజీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. డీపీవో భిక్షపతిగౌడ్, రాజమల్లు, డీఎంహెచ్వో తహసీల్దార్ రామ్మోహన్రావు, ఎంపీడీవో శంకరమ్మ, సీఐలు స్వామి, రాణాప్రతాప్ పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే చదువులో రాణించాలి



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే చదువులో రాణించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే సూచించారు. శనివారం మండలంలోని గంగాపూర్ కేజీబీవీలో 'బేటీ బచావో బేటీ పడావో' దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారితో కలిసి హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆశ్రమ, గురుకుల బా లికల పాఠశాలలు, కళాశాలల విద్యార్థినుల కు ఆరోగ్యం, పరిశుభ్రతపై ఎన్జీవో సంస్థల స హకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా జిల్లాలోని 12 విద్యాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యుక్త వ యస్సులో శరీరంలో వస్తున్న మార్పులకు అ నుగుణంగా బాలికలు పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే ఆరోగ్య కార్యకర్తకు తెలు పాలని సూచించారు. రెడ్ ఎక్స్నెస్ సంస్థ ప్ర తినిధి భాను కల్లూరి, మహిళా శిశు సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, మహిళా సాధికారక జిల్లా కోఆర్డినేటర్ శారద పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి ఆత్మహత్య

**సోన్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలం జాప్రాపూర్ గ్రామంలో జనవరి 31 మధ్యాహ్నం బొద్దుకూరి రాంరెడ్డి (63) హార్పిక్ తాగి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ తెలిపారు. కొన్ని నెలల నుండి మద్యానికి బానిసైన మృతుడు రాంరెడ్డి నిన్న మధ్యాహ్నం బాత్ రూంకు వెళ్ళి అందులో ఉన్న హార్పిక్‌ను ఎక్కువ మోతాదులో తాగడంతో అపస్మారక స్థితి లోకి వెళ్ళడంతో వెంటనే కుటుంబ సభ్యులు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాంరెడ్డి మృతి చెందినట్లు తెలుసుకున్న కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాపు ప్రారంభినట్లు తెలిపారు.

## మద్యం మత్తులో కిందపడి యువకుడి మృతి

**ముథోల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**



మద్యం మత్తులో కిందపడి ఒకరు మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు. పట్టణంలోని గుజిరిగల్లికి చెందిన జాదవ్ గణేశ్ (27) లేబర్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. శనివారం ఉదయం భట్టిగల్లిలోని మున్నూరుకాపు సంఘం భవనం వద్ద కిందపడి ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. మద్యం మత్తులో కిందపడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి బాబురావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఒంటరితనం భరించలేక ఆత్మహత్య

**ముథోల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఒంటరితనం వరించలేక ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై మాలిక్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని సుంక్లి గ్రామానికి చెందిన ఆది రాజేందర్ (37)కు ఆరేళ్ల క్రితం భార్యతో విడాకులయ్యాయి. అప్పటి నుంచి ఒంటరిగానే ఉంటున్నాడు. ఒంటరితనం భరించలేక మానసికంగా కృంగిపోయాడు. శుక్రవారం రాత్రి ఇంటిముందున్న రేకుల షెడ్డులో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**ఖానాపూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

గత నెల 27న పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించిన యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పెంబి ఎస్సై హన్మాండ్లు తెలిపారు. పెంచి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ మండలం బావాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన మల్లేశ్ (21) రెండేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో సోమవారం మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## లాటరీ తగిలిందని చెప్పి బంగారం చోరీ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

లాటరీ తగిలిందని మాయమాటలు చెప్పి ఓ మహిళ వద్ద నుంచి రెండున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన అనసూయ శనివారం ఉదయం కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి వాటర్ క్యూరింగ్ చేస్తుండగా అక్కడికి వచ్చిన ఓ వ్యక్తి తన భర్త పేరు చెప్పి ఇంటి నిర్మాణం కోసం సిమెంట్ కొనుగోలు చేసినందుకు లక్కీ కూపన్ వచ్చిందని చెప్పాడు. ఆ కూపన్ ద్వారా టీవీ, రిఫ్రిజిరేటర్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకునే అవకాశం ఉందని, ఇష్టం లేకపోతే వస్తువులకు బదులు రూ. లక్ష తీసుకోవచ్చన్నాడు. అతని మాటలు నమ్మడంతో షాపు వద్దకు రమ్మని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. పట్టణంలోని పంజేషా మొహల్లా కాలనీలో రెండు సిమెంట్ షాపులను చూపించాడు. అందులో మూసి ఉన్న షాపు తమదని నమ్మబలికాడు. బహుమతులు అందించిన నిర్వాహకులకు బంగారం చూపించాలని ఆమె మెడలోని రెండున్నర తులాల బంగారాన్ని తీసుకెళ్లాడు. మూసి ఉన్న షాపు తెరిచిన తర్వాత విషయాన్ని ఆ షాప్ యజమానికి చెప్పడంతో తమకు సంబంధం లేదని స్పష్టం చేశాడు. కంగు తిన్న ఆమె మోసపోయానని గ్రహించి కన్నీరు మున్నీరయ్యింది. కుటుంబ సభ్యులకు చెప్పడంతో పోలీస్‌కు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజ్‌ను పరిశీలించగా నిందితుడు పల్సర్ బైక్పై వచ్చాడని గుర్తించామని తెలిపారు.

## ఒత్తిడి నియంత్రణకు.. అవగాహన అవసరం



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఒత్తిడి నియంత్రణపై అవగాహన ఉండాలని రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓం ప్రకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ప్రభు త్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న కెరీర్ కౌన్సెలింగ్ అండ్ గైడెన్స్ శిక్షణ శని వారంతో ముగిసింది. రెండో రోజు శిక్షణలో భాగంగా స్ట్రెస్ మేనేజ్ మెంట్పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒత్తిడిని జయించినప్పుడే మానసిక ఆరో గ్యం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, రిసోర్స్ పర్సన్ ఏలియా, ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టీఏసీ సభ్యుడిగా ఖాండ్రే విశాల్



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు ఖాండ్రే విశాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశాల్ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పార్టీలో పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలిపారు. విశాల్ మాట్లాడుతూ.. పార్లమెంట్ సభ్యుడు గోడం నగేశ్ చొరవతో గత కొన్నేళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న తనను గుర్తించి నామినేటెడ్ పదవి కట్టబెట్టారని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దీని శ్రీశైలం, సీనియర్ నాయకుడు బోనగిరి సతీశ్బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అరిగెల నాగేశ్వర్రావు, నాయకులు కృష్ణ కుమారి, సొల్లు లక్ష్మి, ఎలగతి సుచిత్, శ్రవణ్ గౌడ్, ఇగురపు సంజీవ్, ఈదులవాడ గణేశ్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఆర్థిక ఇబ్బందులతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగార్జున కాలనీలో చోటు చేసుకుంది. గోనె సాయికుమార్ (35) భార్య పద్మకు జ్వరం రావడంతో ఈ నెల 30న మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేయించాడు. అదేరోజు సాయంత్రం ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఆస్పత్రి నుంచి బయటకు వచ్చాడు. రాత్రి వరకూ రాకపోవడంతో పాటు భార్య ఫోన్ చేసినా ఎత్తలేదు. 31న ఉదయం కూడా ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో విషయాన్ని పద్మ సోదరుడు మల్లేశ్‌కు తెలిపింది. అతను రాత్రి ఇంటికి వచ్చి చూసే సరికి లోపల గడియపెట్టి ఉం ది. పిలిచినా పలకకపోవడంతో కిటికీలోంచి తొంగి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించడంతో శనివారం ఉదయం మృత దేహాన్ని కిందికి దించారు. ఆటో కిరాయిలు లేక ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతోనే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బావమరిది మల్లేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

## చదువే విద్యార్థుల భవిష్యత్‌కు పునాది



**నిర్మల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఉజ్వల భవిష్యత్కు చదువే పునాది అని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే చక్కగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని డీఈవో రామారావు సూచించారు. జిల్లా కేంద్రంలోని అస్రా కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థుల ఎస్ఏ-1 రికార్డులు, స్లిప్ టెస్ట్ మార్కుల రికార్డులు పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, విషయ ఉపాధ్యాయులు యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలు చేయాలన్నారు. తర్వాత మధ్యాహ్న భోజన వంట గదిని, స్టోర్ రూమ్ పరిసరాల ను పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలని, తాజా ఆహార పదార్థాలను ఉపయోగించాలని మెనూ ప్రకారం వంట చేయాలని కార్మికులకు సూచించారు. ఎంఈవో నాగేశ్వర్రావు ఉన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డెన్ సర్చ్

**జైనూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ చేపడుతున్నామని జైనూర్ సీఐ రమేష్ పేర్కొన్నారు. శనివారం జైనూర్ మండల కేంద్రంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సిఐ మాట్లాడుతూ. కాలనీలలో తణిఖీలు చేపట్టి సరైన ధ్రువపత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

- బుడుందేవ్ వైపు మెస్రం వంశీయుల అడుగులు..
- శాంపూర్ జాతరకు సన్నాహాలు
- వేలాది మంది భక్తులతో కిక్కిరిసిన కేస్లాపూర్
- మండగాజిలింగ్ పూజలతో ముంగిపు..
- 4 వరకు కొనసాగనున్న నాగోబా జాతర

# చివరి అంకానికి నాగోబా జాతర







**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతర మెస్రం వంశీయుల మహా పూజతో ప్రారంభమై జాతర ఐదవ రోజుకి చేరడంతో శనివారం వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు, భక్తులు తరలిరావడంతో జాతర జనసంద్రాన్ని తలపించింది. నాగోబాను దర్శించుకునేందుకు వేలాది



మంది భక్తులు తరలివస్తున్నారు. నాగోబా దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. సాయంత్రం వరకు భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఆదివాసీ గిరిజనంతో వనమంతా కిక్కిరిసిపోయింది. ఆలయ పరిసరాలతో పాటు జాతరలో వెలిసిన వివిధ దుకాణాలు, రంగుల రాట్నాలు కనిపించాయి. నాగోబా సన్నిధిలో మెస్రంవంశీయుల చివరి ఘట్టం కావడంతో బేతాల్, దేవతకు ప్రత్యేక పూజలు చేసి మండగజలింగ్ తో ముగింపు కార్యక్రమాలను నిర్వహించారు.

**బేతాల్ దేవతకు ప్రత్యేక పూజలు...**

నాగోబా ఆలయ ఆవరణలో బేతాల్ దేవతకు మెస్రంవంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేతాల్ దేవత పేరిట సంప్రదాయ పద్ధతిలో నేలపై తాంబకు వేసి అక్కడ నుండి నాగోబాకు మొక్కుకున్నారు. వాయిద్యాలు వాయిస్తూ నృత్యాలు చేశారు. మెస్రంవంశీయులు చేతి కర్రతో పాటు మెస్రంవంశీయుల పెద్దల పాదాలను నీటితో కడిగారు. మెస్రం వంశీయుల పెద్దలను మహిళలు సంప్రదాయ పద్ధతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మెస్రం వంశీయులు చేతి కర్రతో వేరువేరుగా బేతల్ నృత్యాలు చేశారు.

**మండగాజలింగ్‌తో జాతర ముగింపు....**

నాగోబా ఆవరణలో భక్తులు సమర్పించిన పేలాలు, కొబ్బరి కాయలు ఒక చోటికి పేర్చి మెస్రం వంశీయులకు ప్రసాదంగా ఇచ్చారు. పూజలకు ఉపయోగించిన మట్టి కుండలను ఆడపడుచులకు అందజేశారు. అనంతరం మెస్రం వంశీయుల కానుకలను లెక్కించగా రూ.78,785 వచ్చినట్లు మెస్రం వంశీయులు తెలిపారు. నాగోబా పేరు మీద ప్రత్యేక వంటలతో తయారు చేసిన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర ముగింపు సందర్భంగా మెస్రం వంశీయులు ఉట్నూర్ మండలంలో గల బోడుం దేవుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తమతమ స్వస్థలాలకు చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశ పెద్దలు, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్ రావ్ పటేల్, కటోడ కోసేరవ్, దాదేరావ్, మెస్రం తిరుపతి, మెస్రం చీన్ను పటేల్ తదితరులు ఉన్నారు.



# బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి

**సిరికొండ, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ ఉత్పల్ దాం కుమార్ తెలిపారు. శనివారం సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా ఎంఎస్ఎంఈ, ముద్ర, పీఎంఈజీపీ బ్యాంకులోన్లపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రజలు బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు మోసపూరిత మాటలతో అకౌంట్లో ఉన్న డబ్బులను కాజేస్తున్నారని, ఓటీపీలు లింకులను అపరిచిత వ్యక్తులకు చెప్పవద్దన్నారు. ఏదైనా సందేహం ఉంటే బ్యాంకుకు వచ్చి సంప్రదించాలన్నారు. ప్రజల కోసమే బ్యాంకులు పనిచేస్తున్నాయని బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ వినయ్, మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ విడ్స్, ఎన్జీవో ఆర్థిక అక్షరస్థ సంస్థ కౌన్సిలర్స్‌దంజీ, అరవింద్ గౌడ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యాసంస్థల్లో దివ్యాంగులకు రిజర్వేషన్‌పై హర్షం

**సారంగాపూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఏయిడెడ్ ఉన్నత విద్యా సంస్థల్లోని దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పల్ల నిర్మల్ జిల్లా స్పందన ప్రధాన కార్యదర్శి సాకు పెల్లి సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ కల్పించడం వల్ల దివ్యాంగ విద్యార్థులకు ప్రవేశంలో అదనంగా గరిష్టంగా ఐదు సంవత్సరాలు ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. ష్ట్రంలో దివ్యాంగులను ఐదు కేటగిరీలుగా విభజించి ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను దివ్యాంగులతో భర్తీ చేసి పెన్షన్ పెంచుతారన్న నమ్మకాన్ని ధీమాను వ్యక్తం చేశారు.

## ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

**సారంగాపూర్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బీర్‌పూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ శనివారం పెస్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో యూరియా స్టాక్ వివరాలు, గోగౌన్‌ను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు ఎంఆర్‌పీ ధరలకే ఎరువులను అమ్మాలన్నారు. అలాగే స్టాక్ వివరాలు తెలిసేలా షాప్‌లో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు తప్పకుండా రశీదు ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా డీలర్లు ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువుల విక్రయించినట్లతే లైసెన్సు రద్దు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామన్నారు.



### బాలల హక్కులకు భంగం

# కలిగిస్తే చట్టపరమైన చర్యలు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

బాలల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా బాలల సంరక్షణాధికారి మహేశ్ హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాల రక్షభవన్ జిల్లా బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్లైన్ సిబ్బందికి బాలల హక్కుల సంరక్షణపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలను బలో పేతం చేసి అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అంకితభా వంతో పని చేయాలని సూచించారు. సిబ్బంది ప్రవీణ్ కుమార్, శ్రవణ్, శ్రీనివాస్, జమున, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

### బీడీ వర్కర్స్ యూనియస్

# రాష్ట్ర అధ్యక్షుడిగా గోవర్ధన్

**బోథ్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బోథ్ మండల కేంద్రానికి చెందిన భారతాల గోవర్ధన్ ఎన్నికయ్యారు. కోరుట్లలో జరిగిన యూనియన్ రాష్ట్ర మహాసభల్లో గోవర్ధన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ వర్కర్ల సమస్యలపై పోరాటం చేస్తానన్నారు.






# ఫస్ట్‌లుక్ రిలీజ్..

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే ఇబ్రహీం ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే ఇబ్రహీం అలీఖాన్ ఓటీటీ డెబ్యూ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్, ఓటీటీ స్ట్రీమింగ్ వేదికను రివీల్ చేశారు మేకర్స్. ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్న చిత్రం నదానియన్. ఈ సినిమాలో శ్రీదేవి చిన్నకూతురు ఖుషి కపూర్ కథానాయికగా నటిస్తుంది. షౌన గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోనేం మిశ్రా కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఈ చిత్రం యూత్‌ఫుల్ కథతో రాబోతున్నట్లు తెలుస్తుంది.



## డెడికేషన్‌కు హాట్సాఫ్ ..

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్ధతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.



### చేతిలో వాటితో

## దర్శనమిచ్చిన టిల్లు బ్యూటీ

హీరోయిన్ నేహా శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. డీజే టిల్లు సినిమాతో తెలుగులో ఫుల్ పాపులరిటీ దక్కించుకున్న ఈ బ్యూటీపూరీ జగన్నాథ్ డైరెక్షన్‌లో వచ్చిన మెహబూబా సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ మూవీలో ఆకాశ్ కథానాయ కుడిగా నటించి ప్రేక్షకుల్ని మెప్పించారు. ఇండియా-పాక్ బోర్డర్ నేపథ్యంలో సాగే లవ్ స్టోరీగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారత దేశం, పాకిస్తాన్ యుద్ధం కాలంలో మరణించిన ప్రేమ జంట తిరిగి ఈ కాలంలో జన్మించడం అనే స్టోరీతో దర్శకుడు రూపొందించాడు. ముఖ్యంగా ఈ మూవీ పూరి జగన్నాథ్ సొంత బ్యానర్‌లో నిర్మించడం విశేషం. తర్వాత ఈ బ్యూటీ డీజే టిల్లుమూవీతో ఓవర్ నైట్ ఫుల్ ఫేమ్ దక్కించుకుంది. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సూర్య దేవర నాగవంశీ నిర్మించారు. అలాగే డీజే టిల్లు కు విమల్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ, ప్రిన్స్‌సిసిల్, నేహాశెట్టి, బ్రహ్మాజీ, నర్రా శ్రీనివాస్, ప్రగతి, వంటి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించి జనాల్ని అద్భుతమైన యాక్టింగ్‌తో కట్టిపడేశారు. అనంతరం నేహా శెట్టి బెదురు లంక, 'రూల్స్ రంజన్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, టిల్లు స్క్వేర్ వంటి సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది. బ్యూటీ కేవలం తెలుగులోనే కాకుండా ముంగారు మగ 2అనే కన్నడ సినిమాలోనే కూడా నటించి అక్కడి ప్రేక్షకుల్ని కూడా బాగా ఆకట్టుకుంది.



## మూడో పెళ్లికి సిద్ధం

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడిరగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడిరచలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.



## తంగలాన్‌కు అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్) లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.

## మనం చేసే ర్యాగింగ్

### ఇతరుల ప్రాణాలు హరిస్తుంది



"రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.



# నిరాశపరిచిన.. నిర్మలమ్మ పద్దు..!



■ ఉమ్మడి జిల్లాకు కేంద్రం మరో సారీ మొండి చేయి ■ బడ్జెట్‌లో జిల్లా ప్రస్తావన ఊసే లేదు
■ ఆదిలాబాద్ సీసీఐ, విమానాశ్రయం, రైల్వే లైన్ సహా ప్రధాన ప్రాజెక్టులకు నిధులు జీరో
■ దీర్ఘకాల పెండింగ్ పనులపై నిరాశే.. ■ కొత్త పనులకు సంబంధించి హామీలు నిల్
■ వేతన జీవులకు తీపి కబురు ■ రూ.12లక్షల వరకు పన్ను లేదు ■ వ్యవసాయరంగానికి అనుకూలం
■ గిగ్ వర్కర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ ■ వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ ఊరట ■ సింగరేణి కార్మికులకు ఊరట
■ రైల్వే, రహదారులు, ఇతర కేటాయింపుల్లేవు ■ ఆదాయపన్నుతోనే ఉద్యోగులకు ఉపశమనం
■ నిర్మల్ కొయ్య బొమ్మకు భరోసా. ■ కేంద్ర బడ్జెట్‌పై జిల్లా వాసులు పెదవి విరుపు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు కేంద్రం మొండి చేయి చూపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం ప్రవేశపెట్టగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు సహా కొత్తగా ఏ ఒక్క అభివృద్ధి పనికి సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తావనే కనిపించలేదు. ప్రధానంగా మూతబడిన ఆదిలాబాద్ సీసీఐ తెరిపించే విషయంలో కేంద్రం కచ్చితంగా అవకాశం ఇస్తుందని, రైల్వే లైన్లకు సంబంధించి ఆశించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఉమ్మడి జిల్లాపై కరుణ చూపలేదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు కేంద్రం మొండిచేయి చూపింది. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం ప్రవేశపెట్టగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు సహా కొత్తగా ఏ ఒక్క అభివృద్ధి పనికి సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తావనే కనిపించలేదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఉమ్మడి జిల్లాపై కరుణ చూపలేదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**దీర్ఘకాల పెండింగ్ పనులకు..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక ప్రాజెక్టులకు సంబంధించి ఈ బడ్జెట్‌లో ప్రస్తావన వస్తుందని ఉమ్మడి జిల్లా వాసులు ఆశించారు. ప్రధానంగా మూతబడిన ఆదిలాబాద్ సిసిఐ తెరిపించే విషయంలో కేంద్రం కచ్చితంగా అవకాశం ఇస్తుందని ఆశించారు అలాగే ఉమ్మడి జిల్లాలో రైల్వే లైన్లకు అవుతాయని ఆశించారు. ఆదిలాబాద్ విమానాశ్రయం సంబంధించి ఈ బడ్జెట్‌లో నిధులు భారీగా మంజూరు పునః ప్రారంభం విషయంలోనూ భారీగా ఆశలు జిల్లా వాసుల్లో కనిపించాయి. కవ్వాల్ టైగర్ రిజర్వ్ విషయం లోనూ నిధులు విడుదల ఉంటుందని భావించారు. ఈ ప్రాంతం నుంచి అనేక గ్రామాలను తరలించే విషయంలో దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్యాకేజీ తరహా కవ్వాల్ రిజర్వ్ పునరావాస కుటుంబాలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు ఉంటాయని భావించారు. మరోవైపు పెండింగ్ లో ఉన్న అనేక సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి జాతీయస్థాయిలో నిధులు మంజూరు చేసే విషయం చర్చకు వచ్చింది.. అయినప్పటికీ ఇలాంటి విషయాల్లో కేంద్రం ఈ బడ్జెట్‌లో అనా పైసా కూడా మంజూరు చేయలేదు.. ఇది ఉమ్మడి జిల్లా వాసులకు నిరాశ కలిగించింది.. దశాబ్దాలుగా హామీల స్థాయిలోనే ఉన్న అనేక పెండింగ్ పనుల విషయంలో కేంద్రం తాజా బడ్జెట్ లో ఎలాంటి ప్రస్తావన తీసు కురాలేదు. కొత్త పనులకు సంబంధించి ఆదిలాబాద్ జిల్లాకు మొండి చేయి చూపింది.

**వేతన జీవులకు తీపి కబురు..**

**రూ.12లక్షల వరకు పన్ను లేదు**

జిల్లాలోని మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట దక్కింది. అలాగే వచ్చే ఏడాది నుంచి పెంచనున్న మెడికల్ సీట్లతో మరికొంత మంది విద్యార్థులకు వైద్యవిద్య అందుబాటులోకి రానుంది. బడ్జెట్లో జిల్లా మీదుగా వెళ్లే కొత్త రైళ్ల సమాచారంపై స్పష్టత లేనప్పటికీ, కొత్త పన్ను విధానం ప్రవేశ పెట్టడంతో ఆదాయ పన్ను అధికంగా చెల్లిస్తున్న ఇక్కడి సింగరేణి ఉద్యోగులకు కాస్త ఉపశమనం లభించినట్లయింది. ఈ సంస్కరణలతో మధ్యతరగతి కొనుగోలు శక్తి పెరగనున్నప్పటికీ, కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతి ద్వారా లాక్కునట్లుగా బడ్జెట్ ఉందని రాజకీయ, విద్యార్థి సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. అనేక వర్గాలకు వరాలు దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులు, వృద్ధులకు టీడీఎస్ పరిమితి, ఎంఎస్ఎంఈలకు రుణపరిమితి పెంపు, గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల లిమిట్ లాంటి ఉపశమన చర్యలతో కేంద్రం బడ్జెట్లో పలు వర్గాలపై వరాల జల్లు కురిపించింది. 36 ఔషధాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని తగ్గించడంతో క్యాన్సర్ తోపాటు దీర్ఘకాలిక, అరుదైన రోగాలకు సంబంధించిన మందులు అందుబాటు ధరల్లోకి రానున్నాయి.

**వేతన జీవికి ఊరట..**

కొత్తపన్ను విధానం ప్రవేశ పెట్టడం ద్వారా మధ్యతరగతి వేతన జీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి శుభవార్త చెప్పారు. వచ్చే ఏడాది నుంచి అమల్లోకి రానున్న ఈ పన్ను విధానంతో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అలాగే కొత్త పన్ను విధానంలో స్లాబులనూ మార్చారు. గతంలో రూ.15లక్షల ఆదాయం దాటితే 30 శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కొత్త పన్ను స్లాబుల మార్పులతో రూ.24 లక్షల ఆదాయం దాటిన వారు మాత్రమే 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఉన్నత ఆదాయ వర్గాలకు ఈ విధానం ఎంతో లబ్ధి చేకూర్చనుంది.

**సింగరేణి కార్మికులకు ఊరట...**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సింగరేణి కార్మికులకు కాస్త ఊరటనిచ్చింది. ఆదాయ పన్ను స్లాబ్ పెరుగుదల కార్మికులకు ఆర్థికంగా మేలు చేయనుంది. రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్ను లేకపోవడంతో జూనియర్ కార్మికులకు మేలు జరుగనుంది. ఇటీవల సింగరేణిలో కారుణ్య ఉద్యోగాలు, ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ల ద్వారా వేలాది మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరారు. వీరంతా కూడా రూ.4 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఆదాయం పొందుతారు. పాత ఆదాయ పన్ను స్లాబ్ ప్రకారం రూ.6 లక్షలు దాటిన వారు కూడా ఆదాయ పన్ను చెల్లించాల్సి ఉండేది. కానీ నేడు ఈ బడ్జెట్లో రూ.12 లక్షల వరకు కూడా పన్ను లేకపోవడంతో కార్మికులకు ఆర్థికంగా మేలు జరుగనుంది. దీని వల్ల కంపెనీ వ్యాప్తంగా సుమారు 15 వేల మంది కార్మికులకు మేలు జరుగనుందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉంటే బొగ్గు పరిశ్రమను రిస్క్ సెక్టార్గా గుర్తించి ఆదాయ పన్ను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చాలా కాలంగా ఉంది. ప్రతీ ఎన్నికలకు ముందు ఇది ప్రచార అస్త్రంగా నిలుస్తోంది. ఈ సారైనా మాఫీ లేదా, మరింత ప్రత్యేక రాయితీ ఇస్తారని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలిందని పెదవి విరుస్తున్నారు.

**నిర్మల్ బొమ్మకు భరోసా..!**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై జిల్లా వాసుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా నుంచి బీజేపీ ఎమ్మెల్యేలను గెలిపించినా, ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చినా.. ఈసారి కూడా ప్రత్యేకంగా ఎలాంటి కేటాయింపులు లేకపోవడం జిల్లా వాసులను నిరాశపరిచింది. వేతన జీవులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆదాయపు పన్ను స్లాబ్ పరిమితి రూ.12 లక్షలకు పెంచడం జిల్లాలో ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ రంగాల పన్ను చెల్లింపుదారులకు ఊరటనిచ్చింది. దీనిపై ఆయారంగాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఇక ఎప్పటి నుంచో జిల్లా వాసులు ఎదురు చూస్తున్న రైల్వేలైన్ నిర్మాణంపై సందిగ్ధం కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం రైల్వేలకు కేటాయింపులు చేసిన తర్వాతనే దీనిపై స్పష్టత రానుంది. ఈ బడ్జెట్లో నిర్మల్ కొయ్య బొమ్మకు కొంత ఊరట దక్కగా, రైతులు, మహిళలకు లబ్ధి చేకూరనుంది.

భారత్ టాయ్ హబ్‌గా మారుస్తామని కేంద్ర మంత్రి బడ్జెట్ ప్రసంగంలో హామీ ఇచ్చారు. బొమ్మల కోసం జాతీయ ప్రణాళిక రూపకల్పన చేసినట్టు తెలిపారు. ఈ ప్రకటన ప్రభావం మన నిర్మల్ బొమ్మకు మరింత ప్రాధాన్యత పెంచే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రోత్సాహం లేక అంతరించిపోతుందేమో అన్నట్లుగా మారిన నిర్మల్ కొయ్యబొమ్మలకు ఈ బడ్జెట్ కొంత ఊపిరి పోస్తుందనే చెబుతున్నారు. కేంద్రం ప్రత్యేకంగా నిధులను కేటాయించి బొమ్మల తయారీలోనూ అధునాతన పద్ధతులను తీసుకురావడం, మార్కెటింగ్ పరిధిని పెంచడం చేస్తే బొమ్మలకు భరోసా దక్కుతుందని ఈ పరిశ్రమపై ఆధారపడిన నకాషీ కళాకారులు పేర్కొంటున్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రైతులకు పంటకు 2 వేల చొప్పున పీఎం కిసాన్ నిధి సహాయాన్ని అందిస్తోంది. ఈ సారి బడ్జెట్లో కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా అందజేసే రుణాల పరిమితిని కూడా పెంపునకు బడ్జెట్లో ప్రతిపాదనలు చేశారు. ఈ రుణాలను రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్టు కేంద్ర మంత్రి వెల్లడించారు. గత బడ్జెట్లో సాగులో యాంత్రీకరణపై దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఈసారి ఎలాంటి ప్రకటనలు చేయలేదు. ఇక స్వయం సహాయక సంఘాల మహిళలకు క్రెడిట్ కార్డులు ఇవ్వనున్నారు. గ్రామీణ మహిళలకు ఇది తీపి కబురు అని చెప్పవచ్చు. సంఘాల మహిళలకు గ్రామీణ క్రెడిట్ కార్డులను అందజేయనున్నట్టు మంత్రి తెలిపారు.

**రైతులకు అండగా..**

వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన కేంద్ర బడ్జెట్లో రైతులకు అండగా నిలుస్తూ తక్కువ వడ్డీకే సమయానుసారంగా రుణాలు అందిస్తున్న కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఫలితంగా రైతులు పంటల సాగుకు పెట్టుబడులు, అవసరమైనప్పుడు అధిక వడ్డీ రేట్లతో అప్పు చేయాల్సిన అవసరం ఉండదు. ఇది జిల్లా రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుంది.

**కుమ్రంభీం జిల్లాలో జిల్లాలో క్యాన్సర్ సెంటర్...**

ప్రతీ జిల్లాకు ఒక టేక్ కేర్ క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్రం బడ్జెట్‌లో ప్రకటించింది. రానున్న మూడేళ్ల లోపు ఈ సెంటర్ జిల్లాలో ఏర్పాటు కానుంది. తద్వారా క్యాన్సర్‌ను ముందుగానే నిర్ధారణ చేసుకుంటే మరణాల సంఖ్య తగ్గనుంది.

**అంగన్వాడీల బలోపేతం...**

బడ్జెట్‌లోఅంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలమ్మ పేర్కొన్నారు. దీంతో జిల్లాలోని ఆయా కేంద్రాలు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ ఏర్పాటు చేయనుండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులోకి రానుంది.

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో

## మరోసారి బంగపాటు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మరోసారి తెలంగాణ ప్రజలకు బంగపాటు తప్పలేదు అని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ. 45,03,236 కోట్ల రూపాయల బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఎలాంటి నిధులు రాలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ఊసే లేదన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో..

## ఆదివాసీలకు తీవ్ర అన్యాయం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్)రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్‌కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్స హించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

## మరొకసారి ఆదిలాబాద్‌కు మొండిచేయి చూపిన కేంద్రం



కేంద్ర బడ్జెట్ మరోకసారి జిల్లాకు మొండి చేయి చూపిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన రూ. 50,65,345 లక్షల కోట్ల బడ్జెట్‌లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా పట్ల బీజేపీ చిత్తచుద్ధి ఏపాటిదో అర్థమౌతుందని పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించారన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించిన జిల్లా ప్రజలను మాత్రం అవమాన పరిచారని హెద్దేవా చేశారు. జిల్లా ప్రజలు అనేక ఏండ్లుగా ఎదురు చూస్తున్న సీసీఐ పరిశ్రమ పునరుద్ధర, ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ రైల్వే లైన్, విమానాశ్రయం నిర్మాణకు ఈ బడ్జెట్‌లో కూడా మోక్షం లభించడం లేదని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో సీసీఐ పరిశ్రమను ప్రారంభిస్తామన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీలను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో జిల్లా ప్రజలు బీజేపీకీ తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

# సరస్వతీ క్షేత్రంలో వసంత పంచమి వేడుకలు షురూ





**- అంగరంగ వైభవంగా ప్రారంభమైన వసంత పంచమి వేడుకలు**
**- ఆలయంలో వేదమంత్రాల మధ్య ప్రారంభించిన పూజలు - ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు**

**ముథోల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో అమ్మవారి పుట్టినరోజు వసంత పంచమి దీనిని శ్రీ పంచమి అని కూడా పిలుస్తారు. బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో శనివారం ఘనంగా ప్రారంభమైన వసంత పంచమి ఉత్సవాలు ప్రారంభమాయ్యి. ఉదయం మంగళ వాయిద్య సుప్రభాత సేవలతో దినామ సంవత్సర మాగ శుద్ధ తదియ వసంత పంచమి గణపతి పుణ్య వచనము మండపాదన ముఖ్యదేవత స్థాపన అగ్నిస్థాపన తదితర పూజలు ఆలయ క్షేత్రంలోని వెయ్యి రూపాయల అక్షరాభ్యాస మండపంలో స్థానిక శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ఆలయ పరిపాలన అధికారి సుధాకర్ రెడ్డి వైదిక బృందం పూజారులతో వేద మంత్రాల మధ్య పూజలు చేపట్టారు 9 గంటల నుండి ఆలయంలో చండీ సహిత మేధా దక్షిణామూర్తి సంకల్పయాగము ప్రారంభమైనది. సరస్వతి, మహాకాలి, లక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వైదిక, అర్చక బృందం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్ పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ, పోలీస్ అధికారుల ప్రత్యేక నిఘా పెట్టారు. గోదావరి నదిలో పుణ్య స్నానాల అనంతరం సరస్వతి అమ్మవారిని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా వసంత పంచమి వేడుకలు శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. భక్తులు అమ్మవారికి పూజలు చేష్టసి మొక్కులను తీర్చుకున్నారు.

## పెద్దపులి భయంతో
# పాఠశాలకు సెలవు




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

మూడు రోజులుగా బెల్లంపల్లి కన్నాల అడవి ప్రాంతంలో తిష్ట వేసిన పెద్దపులితో ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోతుంది. పులి సంచరించే సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఇవాళ సెలవు ప్రకటించింది. పెద్దనాపల్లి, బుగ్గ దేవాలయంవెళ్లే కన్నాల ప్రధాన రహదారిలోనే పెద్దపులి సంచరిస్తున్నది. పెద్దగూడెం నీటి కుంట, కన్నాల అడవి ప్రాంతంలోనే పెద్దపులి తిరుగుతోంది. బెల్లంపల్లి అటవీశాఖ అధికారులు పులి కదిలికల పై నిఘా పెట్టి ఉంచారు. ఎటువైపు వెళుతుందోనన్ని అధికారులు నిత్యం అన్వేషణలో ఉన్నారు. బుగ్గకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎవరూ ప్రయాణించవద్దని ఫారెస్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనా మూడు రోజులుగా బెల్లంపల్లి శివారు అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది.

# పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం

**-ఓటర్ల జాబితా సిద్ధం చేయండి- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికలకు సర్కారు సన్నద్ధమవుతోంది. ఆ దిశగా మార్పులు, చేర్పులతో కూడిన ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 2వరకు ఓటర్ల జాబితాను సిద్ధం చేసి 3న ప్రకటించాలని పేర్కొంది. 4న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించి తుది జాబితాలను వెల్లడించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులు కసరత్తు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా జాబితాలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

## జైనథ్ ఆలయంలో
# ఉమ్మడి జిల్లా జడ్జీల పూజలు



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని పలువురు జడ్జీలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన వారిలో బెల్లంపల్లి, నిర్మల్ సివిల్ జడ్జీలు మఖేష్, శ్రీనివాస్, సంపత్, అరుణ, అజయ్ కుమార్, ఆదిలాబాద్ రెండో అడిషనల్ జడ్జి హుస్సేన్ ఉన్నారు. వారి వెంట జైనథ్ ఎస్సై పురుషోత్తం, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి ఉద్యోగులే

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు ప్రభుత్వానికి ఉద్యోగులు వారధి లాంటివారని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను శనివారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలను అమలుచేసే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదేనని స్పష్టం చేశారు. సుపరిపాలన అందించడంలో భాగంగా ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజీ.రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాత్రిక రమేశ్, అసోసియేట్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సత్యపాల్రెడ్డి, ఉపాధ్యక్షుడు గంగాధరయ్య, ప్రచార కార్యదర్శి విష్ణువర్ధన్, జాయింట్ సెక్రెటరీ రాణి, కార్యవర్గ సభ్యులు రాజమల్లు, క్రాంతికుమార్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్, కరుణశ్రీ, మధుకర్, శ్రీహరి, లత, శ్రీనివాస్, మధుకర్, రాజేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపేట బెటాలియన్‌కు ప్రథమ బహుమతి



**మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

ఛత్తీస్గఢ్ రాజధాని రాయపూర్‌లో 26న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో తెలంగాణ రాష్ట్రం తరుపున గుడిపేట టీజీఎస్పీ 13న బెటాలియన్ సిబ్బంది అత్యున్నత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీసు కార్యాలయంలో డీజీపీ జితేందర్ రెడ్డి బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములును అభినందించారు. ఛత్తీస్గఢ్ పోలీసు శాఖ పంపించిన జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రేంజ్ ఆఫీసర్‌తో పాటు
# ముగ్గురిపై కేసు నమోదు

**కేసు నమోదు చేసినట్లు వెల్లడించిన ఎస్సై రాజవర్ధన్**

**జన్నారం, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తపాల్‌పూర్ అటవీ చెక్‌పోస్టు వద్ద.. జన్నారంకు చెందిన మోబీన్‌ను కొట్టిన మంచిర్యాల ఫ్లయింగ్ స్వాడ్ రేంజ్ అధికారిణి రమాదేవి, ఫారెస్ట్ బీట్ అధికారి రవి, డ్రైవర్ పోతన్నపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. గత నెల 28 రాత్రి సమయంలో జన్నారంకు చెందిన మోబిన్ తన స్నేహితులతో కలిసి లక్షెటిపేట వైపు వెళ్తుండగా చెక్ పోస్ట్ వద్ద ఉన్న రేంజ్ ఆఫీసర్, బీట్ అధికారి, డ్రైవర్లు మొబైల్ ఫోన్ లాక్కొని దుర్భాషలాడారని మోబిన్ ఫిర్యాదు చేశాడు. మోబిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. అలాగే మంచిర్యాల ఫ్లైయింగ్ స్కాడ్ ఫారెస్ట్ బీట్ అధికారి రవి ఫిర్యాదు మేరకు మోబిన్‌పై కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు.

## నిర్మల్ కలెక్టరేట్‌లో సీసీగా పనిచేస్తున్న
# రాకేష్ విధుల నుంచి తొలగింపు

**- విధులను తొలగిస్తున్నట్లు ప్రకటన విడుదల చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- విధులకు పేరు తీసుకువచ్చేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు**
**- ప్రతీ ఉద్యోగి క్రమశిక్షణ నడుచుకోవాలని హితవు**

**నిర్మల్, ఫిబ్రవరి 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్న రాకేష్‌ను విధుల నుండి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ సీసీగా విధులు నిర్వహిస్తున్న రాకేష్‌ను విధుల నుంచి తప్పిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని, విధులకు చెడ్డ పేరు తీసుకువచ్చేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి, బాధ్యతగా, క్రమశిక్షణగా నడుచుకోవాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.